

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 11 నవంబర్ 2025 7 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


# స్థానిక సంస్థల ఎన్నికలపై సందిగ్ధం



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై అస్పష్టత నెలకొని నెలలు గడుస్తుండగా, ఇప్పుడు పరిస్థితి నిర్ణయాత్మక దశకు చేరింది. గ్రామీణాభివృద్ధి నిలిచిపోవడం, కేంద్ర నిధులు నిలువరించబడడం, రెండు సంవత్సరాలుగా స్థానిక సంస్థలు పనిచేయక పోవడం. అన్ని కలిసి ప్రజల్లో అసహనాన్ని పెంచుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం త్వరలో ఎన్నికలు నిర్వహించాల్సిందేనన్న ఒత్తిడి పెరుగుతోంది.




- ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిలకడ లేని వైఖరి
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు ప్రభావం
- నవంబర్ 12 క్యాబినెట్ భేటీ నిర్ణయాత్మక రోజు?
- 50% రిజర్వేషన్ పరిమితిలోనే ఎన్నికలకు అవకాశం
- స్థానిక సంస్థలు లేనందున అభివృద్ధి నిలిచిపోయిన గ్రామాలు
- కేంద్ర నిధుల నిలుపుదలతో పంచాయతీల పరిస్థితి క్లిష్టం
- ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

2లో

- ఎన్నికల షెడ్యూల్‌పై ప్రభుత్వం నుండి హైకోర్టుకు వివరణ

## కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు
# ఎలాంటి ఇబ్బందులు కలగరాదు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు , నాలుగు వారాలు అప్రమత్తంగా ఉండి ధాన్యం, పత్తి, సోయా, పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమ వారం రోజున సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారుల తో ధాన్యం,కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌తో పాటు అధికారులు (మిగతా 2లో)





## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి లో వస్తున్న అర్జీలకు అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలి జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మంది రంలో వివిధ ప్రాంతాల నుండి (మిగతా 2లో)

# కొనుగోళ్లను వేగవంతం చేయండి



- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బోధన్ మం డలం బండార్‌పల్లిలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొన సాగుతున్న సోయాబీన్ (మిగతా 2లో)

# స్థానిక సంస్థల ఎన్నికలపై సందిగ్ధం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** స్థానిక ఎన్నికల నిర్వహణలో కీలకమైన అంశం రిజర్వేషన్ల పునర్విభజన...బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 42% రిజర్వేషన్ రాజ్యాంగ పరిమితిని అతిక్రమిస్తుందని హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో, ప్రభుత్వం మరోసారి 50% మొత్తం రిజర్వేషన్ పరిమితిలోనే ఎన్నికలను నిర్వహించే దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. హైకోర్టు ప్రభుత్వం నుండి స్పష్టమైన ఎన్నికల షెడ్యూల్ అడిగినప్పటికీ, ప్రభుత్వం నవంబర్ 24 వరకు గడువు కోరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 12వ తేదీ జరగనున్న క్యాబినెట్ సమావేశం అసాధారణ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో అమలు చేసిన విధంగానే మొత్తం రిజర్వేషన్లను 50%కుపరిమితం చేసి, పార్టీ పరంగా బీసీలకు న్యాయపరంగా ఆమోదయోగ్యమైన రీతిలో రిజర్వేషన్లు కేటాయించి ఎన్నికల బాట పట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇక గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోవడం, కేంద్ర నిధుల నిలుపుదలతో పంచాయతీల ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడం, ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి ఇవన్ని కలిసి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి ఇక అవకాశం లేదనే పరిస్థితి నెలకొల్పాయి. కాబట్టి 12వ తేదీ క్యాబినెట్ సమావేశం తరువాత స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత వచ్చే అవ కాశం ఉధృతంగా కనిపిస్తోంది.రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే ఈ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న ఆసక్తి రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లో కూడా పెరుగుతోంది.

# కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగరాదు

*(మొదటి పేజి తరువాయి)*

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు, వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని వరిధాన్యం కొనుగోలు లో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 187 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 233, ఐకెపి ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి తీరు పై ఆరా తీసి గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ,జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,%నతీనశీ% పిడి సురేందర్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్, %ఎషీ% రామ్మోహన్, డిఎం జ్యోతి, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 94 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధా న్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ రవీంద్ర సాగర్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయ ప్రారంభోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చి, ఆలయంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత పల్లెర్ల అశోక్ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ని, ఎస్సై ఆంజనేయులు శాలువా కప్పి స్వామివారి మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ చైర్మన్ పల్లెర్ల సంతోష్ కుమార్ గుప్త, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగయ్యగారి నర్సింలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికావద్దు

**సూర్య రెంజల్**




విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు గురికా వద్దని షీ టీం డివిజన్ ఇంచార్జ్, హెడ్ కానిస్టేబుల్ ఆశన్న సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీం చట్టాల యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అఘాయిత్యాలు, అరాచకాలు,సైబర్ నేరగాళ్లు,పోకిరీల ఆగడాలను అరికట్టేందుకు ఉన్న చట్టాల పై అవగాహన కల్పించారు. ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, స్నాప్ చాట్, విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు లోపు యువకులు బైక్ లు నడప వద్దన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు.ఈ కార్యక్రమము లో పిఆర్టియు అధ్యక్షులు సోమ లింగం గౌడ్, హెడ్ కానిస్టేబుల్లు సునీత, తిరుపతి, ఉపాధ్యాయులు వెంకట లక్ష్మి, కృష్ణ, ప్రభాకర్, రాజేశ్వర్, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**సూర్య రెంజల్**

మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేపట్టారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో రెంజల్ మండలానికి ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటూ విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు సుమారు 300 మంది ఇంటర్మీడియట్ అభ్యసిస్తున్నారని, వారికి ఇంటర్మీడియట్ పరీక్ష సమయంలో నవిపేట్ మండల కేంద్రానికి తరలివెళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలక్కుండా దృష్టిలో పెట్టుకోని విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ చూపి రెంజల్ మండల కేంద్రానికి ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కేటాయించాలంటూ కోరారు.

## లక్కోరా గ్రామంలో కత్తిపోట్ల కలకలం

### - తాజా మాజీ సర్పంచ్‌కు తీవ్ర గాయాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో కత్తిపోట్ల కలకలం చెలరేగింది.నిన్న రాత్రి 10 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ వంశీకృష్ణ పై నాగం రాజేష్ నాగాం నరసయ్యలు కత్తితో దాడి చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. ఈ దాడిలో వంశీకృష్ణకు కడుపు పైభాగంలో మరియు చేతులకు గాయాలైనట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు వంశీకృష్ణను ఆశా హాస్పిటల్ కు తరలించి చికిత్స తరలించినట్లు తెలిపారు. బాధితుడు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమన్నారు.

**పాస్ పోర్ట్ పోయినది**

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమ నగా నా పేరు బోయిని శ్రీనివాస్ తండ్రి పేరు: భూమయ్య అను నేను ఇ.నెం.2-1/7, తలమడ్ల, రాజంపేట మండలం, కామారెడ్డి జిల్లా ప్రాంతంలో నివాసం ఉంటున్నాను. తేదీ 15/08/2025 రోజున తలమడ్ల నుండి కామారెడ్డి టౌన్ వరకు టూ వీలర్ పై ప్రయాణిస్తున్న సందర్భంలో P5755401 నెంబర్ గల నా యొక్క పాస్ పోర్టు ఎక్కడనో పడిపో యింది. కావున పైన పేర్కొన్న నా యొక్క పాస్ పోర్టు ఎవరికైనా దొరికితే ఈ క్రింద పేర్కొన్న నా అడ్రస్ లో ఇవ్వగలరు.

**బోయిని శ్రీనివాస్**
**తండ్రి పేరు: బ్రహ్మయ్య**
**ఇ.నెం.2-1/7, తలమడ్ల,**
**రాజంపేట మండలం, కామారెడ్డి జిల్లా**
**ఫోన్.నెం.90141 32154**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిం దిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైము లతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

*(మొదటి పేజి తరువాయి)*

వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ , డిప్యూటి కలెక్టర్ రవితేజ, ఆర్డీఓ లు కామారెడ్డి వీణ, , ఎల్లారెడ్డి పార్థసారథి రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా వింటూ సంబంధిత ఆయా శాఖ జిల్లా ఆధికారులకు అర్జీలను ఇస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తు దారులకు సరైన సూచనలు అందించాలని తెలిపారు.అలాగే ప్రజావాణి పెండింగ్ లో ఉన్న ఆయా జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి లో మొత్తం 80 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి లో ఆయా జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లను వేగవంతం చేయండి

*(మొదటి పేజి తరువాయి)*

కొనుగోలు కేంద్రాన్ని, కల్దుర్కిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. సోయాబీన్ సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన సోయాబీన్ నిల్వల నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సోయాబీన్ కొనుగోలు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో సోయాబీన్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం కల్దుర్కి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్ళాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ తుది దశకు చేరినందున కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసివేసే ముందు ట్రక్ షీట్ లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. 17శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, మార్క్ ఫెడ్ డీ.ఎం మహేష్, బోధన్ తహసిల్దార్ విఠల్, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# ధాన్యం సేకరణలో అగ్రస్థానంలో నిజామాబాద్ జిల్లా

# రికార్డు స్థాయిలో ఇప్పటికే 3.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**- 34328 మంది రైతులకు రూ. 549.85 కోట్ల బిల్లుల చెల్లింపులు -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



వానాకాలం-2025 సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రం లోనే అగ్రగామిగా ఉందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తదితరులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి ధాన్యం సేకరణ, పత్తి , మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష జరిపారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే దాదాపు యాభై శాతం మేర 3.47 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ పూర్తి చేయడం పట్ల కలెక్టర్ ను, సంబంధిత అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ధాన్యాన్ని సైతం పూర్తి స్థాయి లో సేకరించేలా ప్రణాళికాబద్ధంగా ారించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవస రమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతోందని మంత్రుల దృష్టికి తెచ్చారు. ధాన్యం సేకరణలో నిజామా బాద్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంద న్నారు. ఈ సీజన్ లో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం కాగా, 717 కేంద్రాలను నెలకొల్పి ఇప్పటికే 50శాతం వరకు సేకరణ పూర్తి చేశామని తెలిపారు. మరో వారం రోజుల్లో సింహభాగం వరి ధాన్యం కొను గోళ్లు పూర్తవుతాయని అన్నారు. సేకరించిన వరి ధాన్యంలో సన్న రకం ధాన్యం 3.21 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, దొడ్డు రకం ధాన్యం 25.9 వేల మెట్రిక్ టన్నులు మాత్రమేనని వివరించారు. సేకరించిన ధాన్యానికి సంబంధిం చి 34328 మంది రైతులకు వారి ఖాతాలలో రూ. 549.85 కోట్ల బిల్లుల చెల్లింపులు పూర్త య్యాయని కలెక్టర్ తెలిపారు. సోమవారం ఒక్క రోజే రూ. 105 కోట్ల రూపాయల బిల్లులు రైతు లకు చెల్లింపులు జరిగాయని వివరించారు. కాగా, జిల్లాలో మొక్కజొన్న, సోయాబీన్ కొను గోలు కేంద్రాలను కూడా రైతుల సౌకర్యార్థం అవసరమైన చోట ఏర్పాటు చేసి పంట ఉత్ప త్తులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటి కే 17వేల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, 25వేల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న సేకరణ జరుగుతుందని తెలిపారు. మొక్కజొన్న పంట ఎకరాకు 18 క్విం టాళ్ల నుండి 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు పరిమితిని పెంచాలని తాను కోరిన ప్రతిపాదన ను అనుమతించడం వల్ల రైతులకు ఎంతో ప్ర యోజనం చేకూరిందని కలెక్టర్ అన్నారు. సోయా బీన్ సేకరణ కోసం ఈ పంట సాగు చేసిన ప్రాం తాలలో పది కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి సోయాబీన్ సేకరణ జరుపుతున్నామని వివరిం చారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మార్క్ ఫెడ్ డీఎం మహే ష్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖజానా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**- ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జిల్లా ఖజానా శాఖ మరియు ఉద్యానవణ శాఖ ఫోరంలో టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయా ల సముదాయం కామారెడ్డి నందు జిల్లా ఖజానా శాఖ, ఉద్యాన వణ శాఖ ల సభ్యత్వ నమోదు కార్యక్రమము టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా శాఖ మరియు జిల్లా ఉద్యానవన శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు టీఎన్జీవోస్ సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. 80 సంవత్సరాల చరిత్ర కలిగి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న టీఎన్జీఓస్ సంఘం లో సభ్యత్వం తీసుకోవడం అనేది మా అదృష్టంగా భావిస్తున్నాము అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు, జిల్లా కోశాధికారి ఎమ్. దేవరాజు జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, రాజ్యలక్ష్మి జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ రాజ్ కుమార్, అర్బన్ తాలూకా ఉపాధ్యక్షురాలు స్వప్న, EC మెంబెర్ అనుదీప్ రెడ్డి మరియు జిల్లా ఖజానా శాఖ, జిల్లా ఉద్యానవన శాఖ ల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందించిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



పట్టణానికి చెందిన రాజేష్ అనే యువకుడు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించగా, స్పందించిన ప్రభుత్వ సలహాదారు రాజేష్ కు వైద్య చికిత్సల నిమిత్తం నిమ్స్ వైద్యులతో మాట్లాడి మూడు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీల ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## అందెశ్రీ తో కామారెడ్డి జిల్లా సాహితీ అనుబంధం

**- కామారెడ్డి జిల్లా తెరవే అధ్యక్షుడు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా తెరవే తో అందెశ్రీకి ఎంతో అనుబంధం ఉంది కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత తెరవే నిర్వహించిన మొదటి మహాసభలు కామారెడ్డి లోని కర్షక్ బిఈడి కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా అందెశ్రీ హాజరయ్యారు ఇక్కడి సాహితీ వ్యక్తులతో ఎంతోసేపు గడిపారు. సాహితీవేత్తలు అందరితోనూ మంచి సాన్నిహిత్య సంబంధాలు ఉన్నాయి. రాష్ట్ర తెరవే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన అందెశ్రీ హాజరయ్యేవారు అదేవిధంగా బాసరకు ఎప్పుడు వెళ్ళినా కామారెడ్డి దగ్గర ఆగేవారు ముఖ్యంగా సుమిత్రానంద్ గారి ఇంట్లో చిన్న మల్లారెడ్డిలో కాసేపు గడిపి వెళ్లేవారు అందెశ్రీ ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తి తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నది. తెరవే కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్ డాక్టర్ జి లచ్చయ్య ఎనిశెట్టి గంగా ప్రసాద్ పీతాంబర్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్ ను కలిసిన నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ధర్మపురి సంజయ్, జిల్లా కార్యవర్గంతో పాటు 16 సంఘాల అధ్యక్ష కార్యద ర్శులతో కలిసి ఆదివారం హైదరాబాద్ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ని కలిశారు. త్వరలో జరగబోయే సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకా వాలని ఆహ్వానించారు. వారు సానుకూలంగా స్పందించి హాజరవుతామని హామీ ఇచ్చారు. వీరిని కుల పెద్దలు శాలువాలతో సత్కరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తలను కూడా ఆహ్వానించారు.

## ఎల్లారెడ్డి డివిజన్ ఉప వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ హిమబిందు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హిమబిందు సోమవారం ఎల్లారెడ్డి డివిజన్ ఉప వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. డివిజన్ ఉప వైద్యాధి కారిగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను లింగంపేట్ ఆరోగ్య సిబ్బంది శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో అదనపు బాధ్యతలు అప్పగించిన పై అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎల్లారెడ్డి డివిజన్ లోని అన్ని గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్,పర్యవేక్షకు లు ఫరీదా,చంద్రకళ,యాదగిరి,ఫార్మసిస్ట్ ప్రదీప్,ల్యాబ్ టెక్నీషియన్ సుభాష్,వైద్య సిబ్బంది రాజమణి, రాజేశ్వరి,రాధిక,నౌషిన్, పాలవ్వ,కవిత ,సరస్వతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ సిస్టం కోసం కార్యాలయాల పరిశీలన

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుదు ను ప్రోత్సహించాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా పలు గ్రామాలను ఎంపిక చేసింది. ఇందులో భాగం గా జిల్లాలోని బిక్కనూర్ పట్టణాన్ని ఎంపిక చేయడంతో, సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను అధికారులు పరిశీలించారు. సోలార్ పలకలు అమర్చడానికి అనువైన స్థలాలను గుర్తిం చారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సోలార్ విద్యుత్‌ను ఉపయోగించడం జరుగుతుందని, దానికోసం త్వరలో సోలార్ పలకల బిగింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సంకీర్త్, శ్రీకాంత్ మాణిక్యం, కేంద్ర బృంద సభ్యులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష మరియు 22 మందికి జరిమానా

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపినటువంటి 24 మందిని సోమవారం రోజున స్థానిక కోర్టు యందు హాజరుపరచగా అందులో ఇద్దరు వ్యక్తులు బాలకృష్ణ మరియు తిరుపతి రెడ్డికి ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష , మరియు 1000 రూపాయల జరిమా నా, అదే విధంగా మిగిలిన 22 మందికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించినది. కావున కామారెడ్డి పట్టణ ప్రజలకు తెలియజే యునది ఏమనగా మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరిగి తమ యొక్క విలువైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల యొక్క ప్రాణాలను పోగొట్టుచున్నారు కావున ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడిపి మీరు మరియు మీ యొక్క కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారికి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి కౌన్సిలింగ్ ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అడికేశ లింగమయ్య విగ్రహ మహోత్సవం

**సూర్య బాన్సువాడ**

దట్టమైన అడవుల మధ్య, పచ్చని కొండల ఒడిలో వెలసిన పవిత్ర క్షేత్రం శ్రీ అడికేశ లింగమయ్య ఆలయంలో విగ్రహ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం అడికేశ లింగమయ్య ఆలయంలో మూడు రోజులపాటు కొనసాగిన ఈ మహోత్సవాల్లో వేదమంత్ర నినాదాలతో, ఘంటా నాదాలతో,భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భక్తి, సేవ, సాంస్కృతిక ఉత్సాహం కలిసిన ఈ వేడుకల్లో వేలాది మం ది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ మహోత్సవాల ప్రత్యేకత ఏంటంటే ఆలయ పునర్నిర్మాణం పూర్తిగా ప్రముఖ వ్యాపారవేత్త, బస్వాపూ ర్ గ్రామానికి చెందిన ముమ్మల నేని రాజశేఖర్ దాతృత్వంతో సాగింది.కోట్లాది రూపా యల సొంత నిధులతో ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది, చారిత్రక క్షేత్రానికి కొత్త జీవం పోశారు. రాతిలో ఆవిర్భవిం చిన లింగమూర్తిని మరింత శోభా యమానంగా అలంకరించగా, ఆలయ గోపురాలు, ప్రాకారాలు, పుష్కరాణి





మొత్తం పవిత్ర వాతావరణా న్ని సృష్టించాయి.మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రముఖ ఋషులు,వేద పండితులు పాల్గొని యజ్ఞయాగాదులు,రుద్రాభిషేకాలు,వేద పారాయణాలు, హెూమాలు నిర్వహించారు. ప్రతి రోజూ శతాధిక భక్తులు వేదమంత్రాల నడుమ స్వామివారి ని దర్శించుకున్నారు.శనివారం, ఆదివారం జరిగిన యజ్ఞోధి కార్య క్రమాలు భక్తులను ఆధ్యాత్మి క భావంలోముంచేశాయి. మహోత్సవం చివరి రోజు అయిన సోమవా రం,46 అడుగుల ఎత్తైన ధ్వజస్తం భం ప్రతిష్ఠా పన ఘనంగా జరిగింది.వేదమంత్రాలు, నాదస్వర ధ్వనులు, పూల వర్షంతో ఆలయ పరిసరా లు భక్తి తరంగాలతో నిండిపోయాయి.రాజశేఖర్ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన విగ్రహ మహోత్సవంలో నూతనం గా ప్రతిష్ఠించిన విగ్రహమూర్తులను వేద పండితులు శాస్త్రోక్తంగా అభిషేకించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పా ట్లు అన్నీ సమర్థంగా జరిగాయి.దాత ముమ్మలనేని రాజశేఖర్ స్వయం పర్యవేక్షణలో ఆయన బృందం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసు కున్నారు.మూడు రోజులపాటు నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడి,వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదా రులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించి,ఆలయ పునర్నిర్మాణ దాత రాజశేఖర్నుఅభినందించారు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతి నిధులు, వేద పండితులు, ఆధ్యా త్మిక నేతలు ఈ మహోత్స వాన్ని దర్శించి భక్తులకు స్ఫూర్తి నిచ్చా రు. వేదమంత్రాల మధ్య భగవం తుని భూమిపై అవతరింప జేసేలా యజ్ఞం నిర్వహించగా,పవిత్ర వాతావరణంలో ప్రతి ఒక్కరి హృదయంలోనూ ఆధ్యాత్మిక ఆనందం వెల్లివిరిసింది.ఆలయ పునర్నిర్మాణంతో పాటు పక్కనే ఉన్న మార్గాలు, పుష్కరాణి, దీపస్తంభాలు పునరుద్ధ రించ బడ్డాయి. భవిష్యత్‌లో ఈ క్షేత్రం ఉత్తర తెలంగా ణలో ఒక ప్రధాన ఆధ్యా త్మిక కేంద్రంగా మారనుందని భక్తులు భావిస్తున్నారు. ముమ్మల నేని రాజశేఖర్ చేసిన ఈ దాతృత్వం భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోనుం ది. భగవంతుని సేవలో, గ్రామాభి వృద్ధిలో ఆయన కృషి స్ఫూర్తిదా యకమని పలువురు పండితులు ప్రశం సించారు.భక్తి, విశ్వాసం, దాతృత్వం ఈ మూడు కలిసిన శ్రీ అడికేశ లింగమయ్య విగ్రహ మహోత్సవం భక్తజనుల మనసుల్లో సుస్థిరమైన ఆధ్యాత్మిక ముద్ర వేసింది.

## మార్క్ ఫెడ్ డీఎం గా శశిధర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వ్యవసాయ శాఖలో ADA గా పనిచేస్తూ డిప్యూటేశన్ పై కామారెడ్డి జిల్లా లో డిఎం మార్క్ఫెడ్ గా శశిధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించి నఅనంతరం ఆయన సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పరిచయం చేసుకున్న తర్వాత వెంటనే బాధ్యతలు తీసుకున్న అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ను అందించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలను గుర్తించి ఎవరి నుంచి ఎంత వడ్లు కొనుగోలు చేశారు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు.

## ఈనెల 13వ తేదీన నిజామాబాద్ లో సుదర్శన్ రెడ్డి కి భారీగా సన్మానం

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13న ప్రభుత్వ ముఖ్య సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ (హామీల అమలు) ముఖ్య సలహాదారులు గా నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈ నెల 13 వ తేదీన మధ్యాహ్నం 3:00 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ లో సన్మాన సభ భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇంటి నిర్మాణాలు చేపట్టి అప్పుల పాలయ్యాం

**- గృహ లక్ష్మీ బాధితులు**

**సూర్య,బీర్కూర్**



ఇంటి నిర్మాణం చేపట్టి అప్పుల పాయలయ్యామని తమను ఆదుకోవాలని సోమవారం తహసీల్దార్ భుజంగరావు, ఎంపీడీవో శ్రీనిధికి వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వంలో ఇంటి నిర్మాణానికి గృహ లక్ష్మీ పథకం కింద మంజూరు అయినా, ప్రభుత్వం అందించేటువంటి ఆర్థిక సాయం అందుతుందని ఇంటి నిర్మాణాలు చేపట్టామని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందుకొని ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకున్నామని, ఇప్పటివరకు ఒక్క బిల్లు కూడా మంజూరు కాకపోవడంతో అప్పులపాలై నష్టపోయామని మంజూరు అయిన టువంటి ఇండ్లకు తక్షణమే బిల్లులను చెల్లించి ఆదుకోవాలని వేడుకొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇంటి నిర్మాణాలు పూర్తి అయినటు వంటి బిల్లులను మంజూరు చేయవలసిందిగా వారు అధికారులను వేడుకున్నారు.బిల్లులు మంజూరు కానీ ఎడల మా కుటుంబాలతో తహసిల్దార్ కార్యాలయం ముందు బైటాయిస్తామని వారు హెచ్చరించారు.

## ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న బగలాముఖి పీఠం వ్యవస్థాపకులు క్రాంతి పటేల్

**సూర్య ఎల్లారెడ్డి**



ముందడుగు న్యూస్ సంస్థ , బగల లెక్సి కార్ప్ సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివిధ రంగాలలో సేవ చేస్తున్న వ్యక్తుల ను గుర్తించి ఆదివారం హైదరాబాద్ లోని హెూటల్ హరిత ప్లాజా లో ఉత్తమ సామాజిక సేవ పురస్కారాలతో పాటు మెమెంటు ప్రదానం చేశారు అందులో భాగంగా ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన బగలాముఖి పీఠ వ్యవస్థాపకులు, జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ అనేక సంవత్సరాలుగా పీఠం తరపున ప్రజలకు ఆధ్యాత్మిక సామాజిక సేవ చేస్తున్నందుకు గుర్తింపుగా సోమవారం వారిని సన్మానించి మెమొంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సమాచార హక్కు చట్టం కమిషనర్ వెంకటేశ్వర్లు అలాగే మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, అలాగే డిప్యూటీ కలెక్టర్ విద్యాసాగర్ , ప్రముఖ నేపథ్యకాయని కౌసల్య ముందడుగు న్యూస్ వ్యవస్థాపకులు రాజేందర్ అలాగే బగల లేక్సీ కార్ప్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీమతి స్వప్న రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి అనేక మంది వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ ఈవ్ టీజింగ్ పై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



పడగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ ఈవ్ టీజింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుల్ విగ్నేష్, సుమతి నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉద్యోగినిలు మహిళలు ఇవ్ టీజింగ్ వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇట్టి సమాచారాన్ని ఇచ్చిన మహిళలు విద్యార్థుల పేర్లు, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఏమిటి భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు ఫోన్ నెంబర్ 871 2659795కి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వచ్చని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రామచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## షీ టీం బృందం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ హైస్కూల్లో సోమవారం షీ టీం బృందం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యురాలు సుప్రజ, శ్రీశైలం మాట్లాడారు బాలికల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న ‘షీ టీం. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై వారికి పూర్తి వివరాలు తెలిపారు. విద్యార్థినులకు , మహిళలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు, ఏదైనా సమస్యలు తలెత్తితే 8712686094 కు లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 19 30 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ నోడల్ అధికారి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను, సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిషన్, పిడి సత్యనారాయణ అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**సూర్య బీబీపేట్**



సోమవారం నాడు ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల ఆదేశాలనుసారం స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన ప్రభుత్వ జూనియర్ కళాశాల బీబీపేటను సందర్శించారు. అడ్మిషన్స్, అకడమిక్స్ నిర్వహణ, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల ప్రగతి గురించి తనిఖీ చేశారు. కళాశాల అభివృద్ధి, రాబోయే వార్షిక పరీక్షలలో విద్యార్థుల ఫలితాల పెంపుదల గురించి కాలేజీ అధ్యాపకులకు సూచనలు చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, అధ్యాపకులు అఖిల్, శ్రీకాంత్, సురేందర్, సత్యనారాయణ, వెంకటస్వామి, నరేష్, రాము, లక్ష్మణ రావులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు పరిశీలించారు. మండలంలోని పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగి సుమారు 3,500 ఖాళీ గన్ని బ్యాగులు 4 టార్పాలిన్స్ కాలిపోయి నష్టం వాటిల్లినందున ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు పరిశీలించారు. అగ్ని ప్రమాదం జరిగిన తీరును వారు పరిశీలించారు. ఈ అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగినట్టు కనబడటం లేదని, ఈ అగ్ని ప్రమాదంపై బృందం అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వక ంగా తగలబెట్టి ఉంటారన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ



అగ్ని ప్రమాద ఘటనపై పూర్తి విచారణ జరపాలని టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డీ శ్రీధర్ రెడ్డి స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ను ఆదేశించారు .అనంతరం మాల్తుమ్మెద, తాండూర్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలను వారు సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. 17 శాతం కంటే తక్కువ మ్యాచర్ ఉన్న వడ్లను సిబ్బంది 14,15 శాతం మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తే , రైస్ మిల్లుల వారు ధాన్యనికి మ్యాచర్ రాలేదన్న కారణంగా కోత విధిస్తూ రైతులకు నష్టపరుస్తున్నారని పలువురు రైతులు టాస్క్ ఫోర్స్ అధికారులకు తెలిపారు. దీంతో రైస్ మిల్లుల యజమానులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి శ్రీధర్ రెడ్డి , డిఎస్పీ శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, ఇన్ఫోర్స్మెంట్ డీటీ సురేష్ , స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, ఏపీఎం రాం నారాయణ గౌడ్, సీసీ నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న చలో కమిషనరేట్ ...!

**- సెంట్రలైజ్డ్ కిచెన్ విరమించుకోవాలనీ తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన మధ్యాహ్న భోజన కార్మికులు...!**

**సూర్య ఎల్లారెడ్డి**

సోమవారం మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్న భోజన నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తూ అనేక ఆర్థిక, మానసిక క్షోభకు గురవుతున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా నడవలేక పోవడానికి కార్మికులే కారణమని తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పేదల విద్యార్థులకు, పౌష్టికాహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వము మంచి ఆలోచనతో గతంలో ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు వేతనాలు పెంచాలని అదేవిధంగా జిల్లా అధ్యక్షురాలు



సోఫియా మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువులు, తోపాటు వంటకు సంబంధించిన గ్యాస్ ను సరఫరా చేయాలని కార్మికులకు సామాజిక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగంలో నిర్వహించాల్సిన మధ్యాహ్న భోజన పథకాన్ని సంట్రలైజ్డ్ కిచన్ విధానము పేరుతోనే ప్రైవేట్ సంస్థ అయిన అక్షయపాత్ర కు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి, డ్రెస్ కోడ్ తో పాటు కార్మికులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ విషయంలో తేది. 24-11-2025న చలో కమీషనరేట్ హైదరాబాద్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ఆ రోజున వంట నిలిపి వేస్తున్నాము. కావున అధికారులు, పిల్లల తల్లిదండ్రులు, మేధావులు సహకరించాలని కోరారు . ఈ సమస్యలపై అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలని .డిమాండ్స్ చేశారు మధ్యాహ్న భోజన పథకం పెండింగ్లో ఉన్న కోడి గుడ్డు, 9,10వ తరగతుల, 2000/-, వేతనం, అల్పాహారం బిల్లులువెంటనే విడుదల చేయాలి. . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన ప్రకారం 10,000 రూపాయలు వేతనాన్ని అమలు చేయాలి.. విద్యార్థులకు పౌష్టికాహారం అందించలనే లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు 25 రూ లు ఇవ్వాలి. లేదా నిత్యాసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. కార్మికులకు 10 నెలల వేతనం ఇస్తున్నారు. 12 నెలలకు ఇవ్వాలి. రూ? 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. మధ్యాహ్న భోజన పథకానికి గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు చెల్లించాలి. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., సామాజిక ప్రమాద బీమా సౌకర్యము కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత అంబవ్వ బట్టు బాలమని, శాలి బాయ్ హుస్సేన్ బి రాములు ,తదితరులు పాల్గొన్నారు

## జిపిఓ ల సంఘం అధ్యక్షుడు గా సంగమేశ్వర్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల గ్రామ పాలన అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా గుడ్డిపల్లి సంగమేశ్వర్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పాలన అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా గుడ్డిపల్లి సంగమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నట్కరి శేఖర్, కార్యదర్శిగా ఏగుల శ్రీనివాస్, కోశాధికారిగా నీల రమేష్, సలహాదారులుగా.నీరడి అంజయ్య, యాటకరి కిరణ్, సభ్యులు గా జోడు మంజుల, ఎండి కాజా, తుమ్మల సాయిబాబా, ముల్కీ రమేష్, దివిటి దిలీప్ కుమార్, ఎర్ర సుదర్శన్, లు ఎంపికయ్యారు.

## పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ నిర్వాహణ

**సూర్య,బీర్కూర్**

మండల కేంద్రానికి చెందిన పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోలీసులు ఉపయోగిస్తున్నటువంటి అత్యాధునికమైన టెక్నాలజీని, విద్యార్థులకు తెలియపరిచారు. గతంలో ఉన్నటువంటి పోలీస్ వ్యవస్థకు ఇప్పుడు అమలవుతున్న పోలీసు వ్యవస్థలో ఎంతో అభివృద్ధి చెందిందని, సీసీ కెమెరాలు, మోటార్ వాహన చట్టాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని,ఎటువంటి భద్రతలు చేపట్టాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అడిగినటువంటి ప్రశ్నలకు ఒక్కొక్కటిగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అమ్మ, విశ్రాంత ఉపాధ్యాయుడు విట్టల్, ఉపాధ్యాయులు , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘటన ధర్మబాద్ - నిజామాబాద్ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య ఇందూర్**

కదులుతున్న రైలులో గుర్తు తెలియని వ్యక్తిహత్య కు గురయ్యాడు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం సాయంత్రం మహారాష్ట్రలోని అకోలా- కాచిగూడ ఇంటర్ సిటి రైలు లో ఈ ఘటన జరిగింది. నాందేడ్ జిల్లా ధర్మాబాద్ నుంచి నిజామాబాద్ రైల్వేస్టేషన్ మధ్యలో ఈ దారుణం చోటు చేసుకుం ది.గుర్తు తెలియని ( 45)సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ని అతనితో పాటుప్రయాణి స్తున్న వ్యక్తి కత్తితో పొడిచాడు. అతడిని రైలులోనే నిజామాబాద్ కు తరలిం చారు. అతడిని అంబులెన్స్ లో జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించగా మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. నిజామాబాద్ రైల్వే పోలీసులు



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయి రెడ్డి తెలిపారు.హత్యకు గల కారణాలు పరిశీలిస్తున్నారు.హతుడి ఆచూకీ నాందేడ్ జిల్లా ఉమ్రికి చెందిన వ్యక్తిగా ప్రాథమికంగా నిర్ధారించారు.. పోలీసులు కోణంలో విచారణ జరుపుతున్నారు.

## గ్రామం మధ్యలో గల మద్యం షాపును తొలగించాలి

**- తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామంలో గ్రామం మధ్యన కొనసాగుతున్న మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తొలగించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ శ్రీనివాస్ రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలోని చీనూర్ గ్రామానికి వెళ్లే దారిలో నివా స గృహాల మధ్యన మద్యం దుకాణం కొనసాగుతున్నందున గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. మద్యం దుకాణం ఆవరణలోనే ఉన్న పర్మిట్ రూంలో మద్యం ప్రియులు నిత్యం మద్యం సేవించి నివాస గృహాల సమీపంలోనే మూత్ర విసర్జన చేస్తుండడంతో దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్న సమయంలో మద్యం ప్రియులు మహిళలకు, వృద్ధులకు దారి ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నారని తెలిపారు. గ్రామం మధ్యన మద్యం దుకాణంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు చర్యలు తీసుకొని మద్యం దుకాణాన్ని వేరే చోట ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎండి. ఫరీద్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మశ్చెందర్, గౌడ్, భూమయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు పట్టలు ఇప్పించండి

**- కలెక్టర్ ను కలిసిన పత్తేనగర్ రైతులు**

**సూర్య- నవీపేట్**



ఫత్తేనగర్ శివారులో గల 1530 ఎకరాలకు పట్టాదారు పుస్తకాలు ఇప్పించి ఆదుకోవాలని సోమవారం ఫత్తేనగర్ రైతులు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.మా పితరులు నిజాం కాలంలో సైనికులుగా పనిచేసి పదవి విరమణ పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఫత్తేనగర్ శివారులో 1530 ఎకరాల వ్యవసాయ భూమిని మాజీ సైనికుల కుటుంబాలకు అందజేసిందని ఆ వ్యవసాయ భూములలో మేము పంటలు పండిస్తున్నప్పటికి పట్టాదారు పుస్తకాలు రాక బ్యాంకు రుణాలతో పాటు ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు, రైతు బీమా తదితర ప్రయోజనాలను పొందలేక నష్టపోతున్నామని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిసి మొరపెట్టుకున్నారు. గతంలో కూడా ఈ భూముల గురించి సంబంధిత అధికారులకు మొర పెట్టుకోగా అధికారులు పరిశీలించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 350 నుంచి 380 మంది రైతులు ఈ భూమిలో పంటలు పండిస్తున్నప్పటికీ పట్టాదారు పాసుబుక్కులు లేక ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి ప్రయోజనాలను పొందలేకపోతున్నామని అన్నారు. మా భూములలో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించలేకపోతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత కొన్ని సంవత్సరాలుగా చెప్పులు అరిగిపోయేలా అధికారుల చుట్టూ తిరిగిన మా సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా మీరు స్పందించి మా భూములను పరిశీలించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే ప్రయోజనాలను పొందేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరినారు. ఈ కార్యక్రమంలో షేక్ నిజాముద్దీన్, మహమ్మద్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లక్కోర గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్టు ఎస్సై సంజీవ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ కు చెందిన ముదిగంటి రాజారెడ్డి అను వ్యక్తి అతను భార్యతో కలిసి ఆర్మూర్ నుండి కరీంనగర్ కు కారులో బయలుదేరగా మోర్తాడ్ నుండి ఆర్మూర్ కు కారుపై వస్తున్న గడ్డం యాదగిరి అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రాజారెడ్డి కారును డి కొట్టడంతో రాజారెడ్డి భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను వెను వెంటనే ఆర్మూర్ లోని ఆశ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన పోచారం

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సీనియర్స్ మహిళల మరియు పురుషుల వాలీబాల్ టోర్నమెంట్ 2025 అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమైంది. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై, వాలీబాల్‌ను స్మాష్ చేస్తూ పోటీకి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మనలో ఆత్మవి శ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యం పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి పాఠశాలలో క్రీడా



కార్యక్రమాలు తప్పనిసరి కావాలి. భవిష్యత్తులో మన ప్రాంతం నుండి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు వెలువడాలని ఆశిస్తున్నానుఅని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లేశ్ గౌడ్, బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, అభిమానులు భారీగా హాజరై టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. క్రీడాకారులు తమ ప్రతిభను ఆవిష్కరించేం దుకు ఉత్సాహంగా కనిపించారు. మైదానంలో క్రీడాకారుల ఉత్సాహం, ప్రేక్షకుల హర్షధ్వానాలతో మినీ స్టేడియం మారుమ్రోగింది. క్రీడా ప్రాంగణంలో ఉన్న వేళ, తెలంగాణ ఉద్యమంలో తన గానం ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించిన ప్రముఖ గాయకుడు, ప్రజాకవి అందెశ్రీ మరణ వార్త విని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన నేతృత్వం లో క్రీడాకారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వల చుట్టుకుని జాలరి మృతి...

**సూర్య- నవీపేట్**



గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లిన జాలరి కాళ్లకు వల చుట్టుకొని మృతి చెందిన ఘటన మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో చోటు చేసుకుందని ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఆలూరు అక్షయ్ (18) గత కొన్ని రోజులుగా చేపలు పడుతూ జీవనం సాగించేవాడని. రోజు మాదిరిగా సోమవారం ఉదయం గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లిన అక్షయ్ మధ్యాహ్నం అయిన తిరిగి ఇంటికి రాకపోవడంతో అక్షయ్ తల్లి అల్లుడు వరుసైన నవీన్ ను కొడుకు ఆచూకీ కోసం గోదావరి నది వద్దకు పంపగా గోదావరి గట్టున బట్టలు, చెప్పులు కనిపించడంతో అనుమానం వచ్చి జాలర్లతో కలిసి గోదావరి నదిలో వెతకగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో అక్షయ్ మృతదేహం లభించిందని, మృతదేహాన్ని పరిశీలించగా ప్రమాదవశత్తు కాళ్లకు వల చుట్టుకొని మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. తల్లి సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

## రాజంపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అకస్మిక తనిఖీ

**సూర్య రాజంపేట**



కామారెడ్డిజిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సోమవారం రోజున రాజంపేట పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా రోల్ కాల్ పరిశీలించి, సిబ్బంది హాజరు, క్రమశిక్షణ, సమయపాలనపై సూచనలు ఇచ్చారు. ప్రతి పోలీసు సిబ్బంది శుభ్రమైన యూనిఫారం ధరించి వృత్తి గౌరవం కాపాడాలని ఆదేశించారు. ఎస్పీ తమ సూచనలు సిబ్బందికి పూర్తిగా చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఇటీవల జిల్లాలో జరుగుతున్న ఆస్థి సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఇలాంటి దొంగతనాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి, ఎస్ఐకి సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణకు కృషి చేయాలని



సూచించారు. ఈ తనిఖీలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, బిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్, ఎస్ఐ రాజు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ప్రాజెక్టుల భూసేకరణ పనులు త్వరితగతిన జరగాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారి ప్రాజెక్టుల భూసేకరణ పనుల పై సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (రెవెన్యు) విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ఆర్డీఓ ఎల్లారెడ్డి పార్థ సింహ రెడ్డి సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జాతీయ రహదారులు రోడ్లు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ ప్రగతి, నష్ట



పరిహారం చెల్లింపుల స్థితి, సంబంధిత అంశాల పై సమీక్ష నిర్వహించారు. మెదక్ టు ఎల్లారెడ్డి పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి NH-765D ప్రాజెక్టు కింద మెదక్ నుండి ఎల్లారెడ్డి వరకు (ప్యాకేజ్-1) అవార్డ్స్ పూర్తి కావడం జరిగిందనీ, సంబంధిత రైతులకు నష్ట పరిహారం త్వరగా చెల్లించేలా, అలాగే ఎల్లారెడ్డి నుండి రుద్రూర్ వరకు (ప్యాకేజ్-2) కి సంబంధించి భూ సేకరణ త్వరిత గతిని పూర్తి చేసి రైతులకు నష్ట పరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఈ ప్రవీణ్ కుమార్, ఏఈ వినోద్, ఏఈ మనోహర్, డిఈ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రగతి పథం"లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### - సంఘటిత కృషితోనే సాధ్యం - ప్రిన్సిపాల్

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి ఉన్నత విద్యా ప్రమాణాల స్థాపనలో ఒక నూతన అధ్యాయాన్ని, వరవడిని లిఖించింది. కళాశాల ప్రిన్సిపాల్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా డాక్టర్ కిష్టయ్య పని చేసిన కాలంలో అద్భుతమైన నాయకత్వం, దార్శనికత మరియు అవిశ్రాంత కృషి తో కళాశాల అనేక కీలక మైలు రాళ్లను అధిగమించింది. 2022 సంవత్సరంలో ప్రిన్సిపల్ గా (ఎఫ్.ఎ.సి)బాధ్యతలు తీసుకున్న డాక్టర్ కె. కిష్టయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. రామకృష్ణ, పట్టుదలతో కూడిన ప్రయత్నాలు మరియు సిబ్బందిని సమన్వయం చేయటంలో ఆయన చూపిన అసాధారణ సామర్థ్యం ఫలితంగా కళాశాల గతంలో 'బి'గ్రేడ్ నుండి జాతీయ అంచనా మరియు గుర్తింపు మండలి (న్యాక్) నుంచి అత్యున్నతమైన 'ఏ'గ్రేడ్ (3.22 సిజిపిఏ )గుర్తింపును సాధించి రాష్ట్రస్థాయిలో 'ఏ'గ్రేడ్ పొందినటువంటి కళాశాలలో రెండో కళాశాలగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్. కిష్టయ్య, అప్పటి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రామకృష్ణ న్యాక్ 'ఏ'గ్రేడ్ సాధించడంలో మరియు అటానమస్ హోదా తీసుకురావటంలో అవిశ్రాంత కృషి చేశారని,ప్రతి సిబ్బందిని సమన్వయం చేస్తూ లక్ష్యాన్ని సాధించేలా చేశారని కొనియాడారు. తత్ఫలితంగా ప్రస్తుతం యూజీలో వెయ్యికి పైగా విద్యార్థుల ప్రవేశం మరియు పీజీలో 11 పైగా కోర్సులు మినీ విశ్వవిద్యాలయ సౌకర్యాలు కలిగి ఉన్నదని, ఆయన పరిపాలన దక్షిత నేటికీ కళాశాలకు మార్గదర్శకంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు,సీనియర్ ఆధ్యాపకులు, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొని డాక్టర్ కిష్టయ్య గారికి అభినందనలు తెలిపారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా

**సూర్య కమ్మర్ పల్లి**



అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పల్లపు సాయి కుమార్, ట్రాక్టర్ యజమాని వేముల భాస్కర్ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే ప్రయత్నం చేసినందుకు, సంబంధితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై జి అనిల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భీంగల్ మండలం కుప్కాల్ గ్రామంలోని ఒర్రె నుండి ట్రాక్టర్ (TS16 UB 8863) ఇసుకను నింపుకొని కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మేస్త్రిరికి అమ్మడానికి తీసుకొస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలిపారు. హసకోత్తూర్ గ్రామ వీఆర్ఏ గమనించి వాహనం పట్ల అనుమానం రావడంతో వెంటనే వెంబడించి హసకోత్తూరు గ్రామంలోని ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్‌ను ప్రశ్నించారు. వారికి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తేలడంతో, వీఆర్ఏ ఈ విషయాన్ని ఆర్ఐ తెలియజేశారు. ఆర్ఐ ఆదేశాల మేరకు ట్రాక్టర్‌ను కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ కు అప్పగించేందుకు ప్రయత్నిస్తుండగా, డ్రైవర్ సాయికుమార్ ట్రాక్టర్‌ను తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేశాడు. మార్గమధ్యంలో కమ్మర్ పల్లి బైపాస్ వద్ద బీడీ కంపెనీ దగ్గర, వాహనాన్ని అతి వేగంగా అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. అదృష్టవశాత్తు డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకుండ బతికి బట్ట కట్టాడు.

## రైతులకు పరిహారం అందించండి

### - కలెక్టర్‌ను కలిసిన ముంపు గ్రామాల రైతులు

**సూర్య-నవీపేట్**



గోదావరి వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని 9 ముంపు గ్రామాల రైతులు కలిసి వినతి పత్రం అందజే శారు. గోదావరి నది పరివాహక ప్రాంతాలైన కోస్లి,మిట్టాపూర్, యంచ, అల్జాపూర్, నందిగాం, బినోల, నిజాంపూర్, తుంగిని, నాళేశ్వర్ గ్రామాలలో భారీ వర్షాల కారణంగా మూడు సార్లు వరద రావడంతో సుమారు 3 వేల ఎకరాలలో పంట పొలాలు 10 రోజులపాటు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఎకరానికి 50 వేల రూపాయల పరిహారాన్ని అందించాలని కలెక్టర్ ను కోరినారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసినప్పటికీ పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారం అందకపోవడంతో యంచ గ్రామంలో వరదల వల్ల పంటలు నష్టపోయిన తొమ్మిది గ్రామాల రైతులు మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపినారు. అయినా బాధితులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఖమ్మం జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు 10 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారని గుర్తు చేశారు. మండలంతో పాటు బోధన్ నియోజకవర్గంలో చాలా గ్రామాలలో వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నీట మునిగి పంట నష్టపోయిన రైతులకు 50 వేల రూపాయల పరిహారం అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, భూమారావు, యోగేశ్వర్, సాయిలు, సాయినాథ్, మహదేవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లో కల్తీ ఆహారం
## ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో బట్ట బయలు

**సూర్య ఇందూర్**

జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్లను తనిఖీ చేశారు. నగరంలోని పలు రెస్టారెంట్లలో నిషేధిత ఉప్పు, సింథటిక్ ఆహార రంగులు వాడుతున్నట్లుగా గుర్తించామని జిల్లా ఆహార భద్రత అధికారి సునీత తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని రెస్టారెంట్లు సరైన పరిశుభ్రత పాటించకపోవడం గమనించామన్నారు. ప్రధానంగా హానికర రంగులు వాడడం, పచ్చిమాంసం నిల్వ ఉన్న ఫ్రీజర్స్ ఉష్ణోగ్రతలు సరిగ్గా మెయింటెన్ చేయడం లేదన్నారు. దీంతో మాంసం కుళ్లిపోయే స్థితికి చేరుతోందన్నారు.





